సీతారాముల సంకల్పయాత్రలో పాల్గొనాలి

కాచిగూడ,మే 27: భద్రాద్రి శ్రీ సీతారామ దేవాలయం ఆధ్వర్యంలో అమెరికాలో నిర్మాణం అవుతున్న శ్రీ సీతారామ దేవాలయంలో భాగస్వాములు కావాలని దేశ వ్యాప్తంగా సంకల్ప యాత్ర చేస్తున్న సందర్భంగా సోమవారం అర్చాకం పద్మనాభాచార్యులు కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్‌ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, ఆర్.సంతోష్, నాగరాజు, పంకజ్, రెడ్డి, కృష్ణ, రవియాదవ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి,మే 27 : ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నగరంలో ప్రసిద్ధి గాంచిన చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే ముఠా గోపాల్ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్ దంపతులు, నాయకులు శంకర్ ముదిరాజ్, టెంపుల్ జనార్దన్, మదిగొండ మురళి, కేశవపురం అరుణ్, మాదేశి రాజేందర్, ఎర్రం శేఖర్, కల్యాణ్ నాయక్, జ్ఞానేశ్వర్‌గౌడ్, బలవంత్‌రాజ్ పాల్గొన్నారు.

స్వామి వారికి గరుడ వాహన సేవ..

బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం ఉదయం సుప్రభాతసేవ, పుణ్యాహవాచనం కార్యక్రమాలతోపాటు సాయంత్రం గరుడ వాహన సేవ నిర్వహించారు. కార్యనిర్వాహణాధికారి కె. రామాంజనేయులు, జి.శ్రీనాథ్ గౌడ్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

ప్రవీణ్ పటేల్ ఆకస్మిక మృతి

గోల్నాక, మే 27 : అంబర్‌పేట డివిజన్ నరేంద్రనగర్‌కు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు రాగుల ప్రవీణ్ పటేల్(42) ఆకస్మిక మృతి చెందారు. ఆదివారం అర్ధరాత్రి ఆయనకు గుండె పోటు రాగా వెంటనే కుటుంబ సభ్యులు స్థానిక దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. ప్రవీణ్‌కు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు కాగా బీఆర్ఎస్ పార్టీ నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ విషయం తెలుసుకొని బీఆర్ఎస్ నాయకులతో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు తరలివచ్చి ప్రవీణ్ పార్థివ దేహం వద్ద నివాళులర్పించారు.

ప్రవీణ్ పటేల్ అంతిమయాత్రలో పాడె మోస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

పాడె మోసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్..

రాగుల ప్రవీణ్ ఆకస్మిక మృతి పట్ల స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రవీణ్ పార్థివదేహం వద్ద నివాళులర్పించిన ఆయన అంతిమ యాత్రలో పాల్గొని పాడె మోశారు. ప్రవీణ్ మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు. ప్రవీణ్ కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. కాగా సోమవారం మధ్యాహ్నం గోల్నాక శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, మే 27: ఆజామాబాద్ డివిజన్ 11కేవీ నారాయణగూడ, చిక్కడపల్లి, స్పెన్సర్, గోల్కొండ ఎక్స్‌రోడ్ ఫీడర్‌ల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీఈ ఎం.విజయభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 11 నుంచి 12.30 గంటల వరకు..

నారాయణగూడ ఫీడర్ పరిధిలోని బాగ్‌లింగంపల్లి, ఈడబ్ల్యూఎస్ క్వార్టర్స్, సూర్యనగర్, దత్తానగర్, దీపక్ థియేటర్, ఆరోరా డిగ్రీ కాలేజీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

మధ్యాహ్నం 12.30 నుంచి 2 గంటల వరకు..

చిక్కడపల్లి ఫీడర్ పరిధిలోని వేంకటేశ్వరస్వామి టెంపుల్, చిక్కడపల్లి, ఉమాగార్డెన్, బాగ్‌లింగంపల్లి పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు..

2.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు..

స్పెన్సర్ ఫీడర్ పరిధిలోని రాజా డీలక్స్, శివాలయం టెంపుల్, రేస్ కోర్స్, చర్చి గల్లీ, ఎన్‌బికే ఎస్టేట్స్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు..

గోల్కొండ ఎక్స్ రోడ్ ఫీడర్ పరిధిలోని ఏకమినార్ మసీదు, క్రిష్ణకాలనీ, శివాలయం టెంపుల్, ముషీరాబాద్ పోలీసుస్టేషన్ పరిసర పాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

మెహిదీపట్నంలో..

మెహిదీపట్నం, మే 27 : విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీ ఓ ప్రకటనలో తెలిపారు.

ఉదయం 10.30 నుంచి 12 గంటల వరకు..

హాకీ గ్రౌండ్, పీఎస్‌నగర్, మాసాబ్‌ట్యాంక్, యూనివర్సల్ బేకరి, ఆంధ్రాబ్యాంక్, జెవెన్‌టీయూ వెనుకవైపు, శాంతినగర్, క్యాస్టిల్ హిల్స్, ఎన్ఎండిసీ, విజయ్‌నగర్ కాలనీప్రాంతాలు..

మధ్యాహ్నం 12 నుంచి 1.30 వరకు..

హుమాయూన్‌నగర్, విజయ్‌నగర్ కాలనీ, ఒవైసీ పార్కు ప్రాంతాలు..

2 గంటల నుంచి 3.30 వరకు..

అరవింద్ కాలనీ, సమతా కాలనీ, అజీజ్ బాగ్, రాహుల్ కాలనీ, రెయిన్‌బో అపార్టుమెంట్ ప్రాంతాలు..

3.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు..

అరవింద్‌నగర్, అజీజ్ బాగ్, రాహుల్‌కాలనీ, రెయిన్‌బో అపార్టుమెంట్, ఆదిత్యనగర్, సూర్యనగర్, షేక్‌పేట్ నాలా ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదు.

టోలిచౌకిలో అభివృద్ధి పనుల పరిశీలన

మెహిదీపట్నం, మే 27 : ప్రజలకు వర్షాకాలంలో ముంపు సమస్యలు తలెత్తకుండా జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. సోమవారం నానల్‌నగర్, టోలిచౌకి డివిజన్‌లలో రూ.297 కోట్ల నిధులతో జరుగుతున్న సీవరేజీ పైప్ లైన్ల ఆధునీకీకరణ పనులను ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్, జీహెచ్ఎంసీస్టాండింగ్ కమిటీ సభ్యులు, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్, టోలిచౌకి ఎంఐఎం నాయకుడు మహ్మద్ హరూన్ ఫర్హాన్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అల్ హస్నత్ కాలనీ, నిజాం కాలనీలలో జరుగుతున్న పనులను పరిశీలించిన అనంతరం పనులలో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు.

టోలిచౌకి నిజాం కాలనీలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ తదితరులు

పోయిన నగలు.. ఒక్కరోజులో రికవరీ

- ఆభరణాలు, నగదు దొంగిలించిన మహిళ అరెస్ట్
- పోలీసుల కృషికి పలువురి ప్రశంసలు

నిందితురాలి వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ జావేద్, రైల్వే సీఐ ఎల్లప్ప, సిబ్బంది

కాచిగూడ, మే 27: దొంగతనాలకు పాల్పడుతున్న మహిళను కాచిగూడ రైల్వేపోలీసులు ఒక్కరోజు వ్యవధిలోనే అరెస్ట్ చేశారు. దీంతో వారిపనితీరుకు పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే డీఎస్పీ ఎస్.ఎన్ జావేద్, కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన ప్రకారం.. కామారెడ్డిలోని బాన్సువాడకు చెందిన తిరుపతి భార్య దాసరి మంజుల రైల్వే స్టేషన్‌లలో ప్రయాణికుల బ్యాగులోంచి నగదు, డబ్బులు, ఫోన్లను దొంగిలిస్తుంది. శనివారం రాత్రి కొత్తగూడంకు చెందిన ఉపేందర్ మణుగురుకు వెళ్లడానికి కాచిగూడ రైల్వేస్టేషన్‌లో గుంటూరు రైలెక్కారు. సీట్లో బ్యాగు, లగేజీ పెట్టి భార్యాభర్తలిద్దరు కుటుంబ సభ్యులకు వీడ్కోలు చెప్పడానికి డోర్ దగ్గరకు వచ్చి, తిరిగి సీటు దగ్గరకు వెళ్లి చూసేసరికి మంజుల 6 తులాల బంగారు ఆభరణాలు, రూ. 3 వేలు, బట్టల బ్యాగును తీసుకొని పారిపోయింది. దీంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా ఆ మహిళను అదుపులోకి తీసుకొని విచారించగా చేసిన దొంగత నం ఒప్పుకుంది. ఆమె నుంచి 56 గ్రాముల బంగారు ఆభరణాలు, బట్టలను స్వాధీనం చేసుకొని సోమవారం అరెస్ట్ చేసినట్లు రైల్వే సీఐ తెలిపారు.

రేపు మాదాపూర్‌లో మెగా జాబ్ ఫెయిర్

ప్రారంభించనున్న అదనపు పోలీస్ కమిషనర్ సత్యనారాయణ

అబిడ్స్, మే 27 : నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించాలనే సంకల్పంతో ఈ నెల 29వ తేదీన హైటెక్ సిటీ మెగా జాబ్ ఫెయిర్ 2024 నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డెక్కన్ బ్లూస్టర్స్ చైర్మన్ మన్నన్‌ఖాన్ ఇంజినీర్ అన్నారు. మాదాపూర్ 100 ఫీట్ల రహదారిలో గల శ్రీ సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఈ మెగా జాబ్ ఫెయిర్ నిర్వహించనున్నట్లు వివరించారు. పదవ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుకున్న వారు జాబ్ ఫెయిర్‌లో పాల్గొనేందుకు అర్హులన్నారు. దాదాపు 50 కంపెనీల ప్రతినిధులు పాల్గొని నిరుద్యోగ విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి ఆఫర్ లెటర్‌లను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రముఖ వ్యాపారవేత్త సిద్ధారెడ్డి సౌజన్యతో నిర్వహించనున్న ఈ జాబ్ మేళాకు ముఖ్య అతిథిగా అదనపు పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ విచ్చేసి ప్రారంభిస్తారని, జహీరాబాద్ బీఆర్ఎస్ నాయకులు షేక్ ఫరీద్ ఆహ్వానితులుగా హాజరవుతారన్నారు. వివరాలకు 8374315052 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.



శ్రీవారి శేష వాహన సేవలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ డాక్టర్ వినయ్‌కుమార్‌సింగ్, ఈఓ బి.కృష్ణ తదితరులు

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

నేడు స్వామి వారి కల్యాణ మహోత్సవం

అబిడ్స్, మే 27 : చారిత్రాత్మకమైన ఝాసింగ్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. కాగా మూడవ రోజు రాత్రి శ్రీవారి శేషవాహన సేవ ఘనంగా నిర్వహించారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ డాక్టర్ వినయ్‌కుమార్‌సింగ్, ఈఓ బి. కృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాల్గవ రోజు వివిధ పూజా కార్యక్రమాలతో పాటు శ్రీవారి మోహిని సేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా చేపట్టారు. సాయంత్రం నిత్య హోమం, ఎదురు కోళ్లు, శ్రీవారి గరుడ సేవ కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది చంద్రకళ, శ్యాంరావులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఈఓ బి. కృష్ణ మాట్లాడుతూ.. మంగళవారం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి కల్యాణ మహోత్సవంలో పాల్గొనాలని కోరారు.

రాష్ట్రంలో దళితులకు రక్షణ లేకుండా పోయింది

ఉస్మానియా మార్చురీ వద్ద బాధితకుటుంబ సభ్యులతో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య

సుల్తాన్‌బజార్, మే 27 : దళిత సామాజిక వర్గానికి చెందిన బేకరి నరసింహులును దారుణంగా కొట్టి చెత్త కుప్పల వద్ద పడేయడం దారుణమని మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య అన్నారు. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని బడంపేట్ గ్రామంలో మాల సామాజిక వర్గానికి చెందిన బేకరి నరసింహులును 15 మంది కలిసి కొట్టడంతో వారం రోజులుగా ఉస్మానియాలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చెన్నయ్య.. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి.. మాట్లాడారు. రాష్ట్రంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని.. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల ప్రజా సంఘాల, ఏఏసీ వర్కింగ్ చైర్మన్‌లు గోపోజి రమేశ్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మన్న శ్రీధర్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాలుకా రాజేశ్, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి మరిపల్లి శ్రీకాంత్, జెట్టిగిరి గణేశ్, చేతన్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల నియంత్రణకు చట్టం తేవాలి

చిక్కడపల్లి, మే 27 : ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ ఆపాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. అశోక్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అశోక్‌రెడ్డి మాట్లాడారు. నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కొన్ని పాఠశాలు ప్రతి విద్యా సంవత్సరంలో 10శాతం నుంచి30 శాతం వరకు ఫీజుల పెంచుతున్నాయని వివరించారు. దేశం వ్యాప్తంగా 15 రాష్ట్రాల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమల్లో ఉందని, అదే విధంగా రాష్ట్రలో ఫీజుల నియంత్రణకు చట్టం తేవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు లెనిన్, నాయకులు నాగేందర్, శ్రీమాన్, సహాయ కార్యదర్శి స్టాలిన్ పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి

మెహిదీపట్నం, మే 27: ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. సోమవారం దారుస్సలాంలో వివిధ డివిజన్‌ల ప్రజలు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలు విన్నవించారు. స్పందించిన ఆయన అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.

మెడికల్ కాలేజీల్లో ఈడబ్ల్యూఎస్ కోటా ఇవ్వడం సరైంది కాదు

కవాడిగూడ, మే 27: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని మెడికల్ కాలేజీల్లో 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటా ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం సరైంది కాదని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ముషీరాబాద్ మీడియా ఇన్‌చార్జి బిజ్జి కనకేష్ కుమార్ అన్నారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన భోలక్‌పూర్‌లో మాట్లాడుతూ మెడికల్ కాలేజీల్లో 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటా ఇవ్వడం వల్ల ఓపెన్ కేటగిరీలో సీట్లు తగ్గి ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు పెద్ద మొత్తంలో నష్టపోవడం జరుగుతుందని అన్నారు. ఇదే విధంగా గతంలో కూడా సూపర్ న్యూమరి కోటా ఇస్తూ ఈడబ్ల్యూఎస్ అమలు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పుడు మంజూరైన సీట్లలో ఈ కోటాను ఇవ్వడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని అన్నారు. నర్సింగ్‌రావు, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేయండి

మెహిదీపట్నం, మే 27: ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయరాదని కార్వాన్ నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ యువ నాయకుడు దేవర వంశీ అన్నారు. సోమవారం జలమండలి జీఎం మహేందర్‌నాయక్‌కు కార్వాన్ కల్లుకంపౌండ్ సమీపంలో మురుగు నీటి ప్రవాహం అరికట్టడానికి చర్యలు తీసుకోవాలంటూ వంశీ వినతిపత్రం అందజేశారు. జలమండలి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా స్పందించడం లేదని, మీరైనా స్పందించాలని మహేందర్ నాయక్‌ను కోరారు.

ఇద్దరు పాత నేరస్తుల అరెస్టు

సమావేశంలో మాట్లాడుతున్న సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి, ఎస్ఐ నరేశ్

సుల్తాన్‌బజార్, మే 27 : చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు పాత నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన సోమవారం సుల్తాన్‌బజార్ పరిధిలో చోటు చేసుకున్నది. నిందితుల వద్ద నుంచి రూ.4వేల నగదు, ఒక బజాజ్ ప్లాటినాను స్వాధీనం చేసుకున్నారు. సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ శంకర్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి, ఎస్ఐ నరేశ్‌లతో కలిసి వివరాలను వెల్లడించారు. దారుషిఫా జాంబాగ్ ప్రాంతానికి చెందిన లియాఖత్ హుస్సేన్(30) వంట కార్మికుడు. ఛాదర్‌ఘాట్ కాలికబర్‌కు చెందిన గౌస్‌పాషా(30)ప్లంబర్. వీరిపురు చిన్ననాటి స్నేహితులు. ఒళ్లు వంచి పనిచేయడం చేతకాక సులువుగా డబ్బులు సంపాదించాలనే క్రమంలో ఇద్దరు దొంగతనాలకు పథకాన్ని పన్నారు. ఈ క్రమంలో ఈ నెల 14వ తేదీన ఇద్దరు కలిసి 12.30 గంటల కు ఎంజీబీఎస్ బస్టాండ్‌లోని ఆటో స్టాండ్ వద్ద ఉన్న బజాజ్ ప్లాటిన(ఏపీ 39 ఏఎన్ 4679) ద్విచక్రవాహన్ని దొంగిలించారు. అక్కడి నుంచి వాహనాన్ని తీసుకొని 2గంటలకు కోఠిలోని తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం బస్టాప్ వద్ద ఒంటరిగా ఉన్న వ్యక్తి ఫోన్‌లో మాట్లాడుతున్నది గమనించి ద్విచక్రవాహనం వెనుక కూర్చున్న లియాఖత్ హుస్సేన్ వ్యక్తి చేతిలోని మొబైల్‌ను లాక్కొని పరారయ్యారు. అనంతరం రంగ్ మహల్ చౌరస్తా వద్ద గుర్తు తెలియని వ్యక్తికి దొంగిలించిన ఫోన్‌ను రూ. పది వేలకు అమ్మి వేశారు. ఇదిలా ఉండగా ఫోన్ పొగట్టు కున్న మణి భార్గవ్ సుల్తాన్‌బజా ర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న క్రైం ఎస్ఐ నరేశ్ సిబ్బందితో కలిసి దర్యాప్తులో భాగంగా సీసీ టీవీ పుటేజీలను పరిశీలించి నిందితులను గుర్తించారు. లియాఖత్ హుస్సేన్, గౌస్ పాషాలను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 4 వేలు , బజాజ్ ప్లాటిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ నేరస్తులపై బేగంబజార్, అఫ్జల్‌గంజ్, ఛాదర్‌ఘాట్, సుల్తాన్‌బజార్ పీఎస్‌లలో పాత కేసులు ఉన్నాయని వివరించారు.

భరత్‌నగర్‌లో కొత్త రోడ్డుకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

భరత్‌నగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ బి. పద్మావెంకటరెడ్డి

అంబర్‌పేట, మే 27: బాగ్‌అంబర్‌పేట డివిజన్ భరత్‌నగర్‌లో నూతన రోడ్డుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కార్పొరేటర్ బి. పద్మావెంకటరెడ్డి జీహెచ్ఎంసీ అధికారులకు చెప్పారు. భరత్‌నగర్‌లో ఇంతకుముందు డ్రైనేజీ పైప్‌లైన్ పనుల కోసం రోడ్డును తవ్వారు. పైప్‌లైన్ పనులు పూర్తయ్యాయి. కానీ రోడ్డు వేయకపోవడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇది తెలుసుకున్న కార్పొరేటర్ జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రవిని పిలిపించి వెంటనే కొత్త రోడ్డుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మిర్యాల శ్రీనివాస్, గోవిందు అర్జున్, మహ్మద్ అజర్, ఆర్బీఐ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త రవాణా వాహనాలను రద్దుచేస్తే కార్మికులపై ప్రభావం

అభివాదం చేస్తున్న అధ్యక్షుడు ఆదిలోషరీఫ్

అబిడ్స్, మే 27: జీహెచ్ఎంసీ చెత్తను రవాణా చేసే వాహనాలను రద్దు చేస్తే 2 వందల మంది కార్మికులపై ప్రభావం పడుతుందని మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు ఆదిల్ షరీఫ్ అన్నారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సేవల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. రాంకి ఎన్విరాన్‌మెంట్‌తో ఒప్పందాన్ని రద్దు చేయాలని అన్నారు. అఖిల భారత ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు డాక్టర్ సంజీవ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి జీహెచ్ఎంసీ రవాణా విభాగం, ఇతర సెక్షన్ ఉద్యోగుల సమస్యల గురించి చర్చిస్తామన్నారు. ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, టీజేఏసీ నాయకులు ఆకుల శ్రీనివాస్, సయ్యద్ ఇస్లాముద్దీన్, ఏఐటీయూసీ నాయకులు వేంపల్లి జయపాల్‌రెడ్డి, రఫీ, జహీరుద్దీన్, జగదీశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఫోన్ దొంగలు రిమాండ్..

వివారాలు వెల్లడిస్తున్న ఏసీపీ వి. రఘు, సీఐ లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎస్సైలు సుభాష్, రవికుమార్

కాచిగూడ, మే 27: ఫోన్ల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు యువకులను కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాచిగూడ డివిజన్ ఏసీపీ వి.రఘు, ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. మహబూబ్‌నగర్‌కు అజురాపూర్ రాజు, పాత దొంగ. సిద్ధిపేటకు చెందిన మహ్మద్ గౌస్ కుమారుడు అబ్దుల్ ఖయం వీరిద్దరు ఉదయం, రాత్రి సమయాల్లో రద్దీగా ఉండే బస్‌స్టాండ్‌లలో ఫోన్లను దొంగలిస్తూ, అమ్ము కుంటూ జల్సాలు చేస్తుంటారని తెలిపారు. ఇదే క్రమంలో ఈ నెల 25వ తేదీ రాత్రి రాంకోఠికి చెందిన వేమగిరి శ్యామ్‌బాబు ఫోన్ మాట్లాడుతుండగా.. రాజు, అబ్దుల్ ఖయం శ్యామ్‌బాబు రెండు చేతులను కట్టిసి, ఆతనిపై దాడి చేసి 2 ఫోన్లు, రూ.1200లను తీసుకొని పారిపోయారు. శ్యామ్‌బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఎస్సై పి.రవికుమార్ ఆధ్వర్యంలో కాచిగూడ రైల్వే స్టేషన్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న రాజు, అబ్దుల్ ఖయం ను అదుపులోకి తీసుకుని విచారించగా చేసిన దొంగతనం ఒప్పుకున్నారు. సోమవారం వారిద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్సై డి.సుభాష్, క్రైంసిబ్బంది శివ, అశోక్, శ్రీకాంత్, అర్జున్ పాల్గొన్నారు.

ఆయిస్టర్ స్వచ్ఛంద సంస్థ వార్షికోత్సవాలు

సుల్తాన్‌బజార్, మే 27: ఆయిస్టర్ స్వచ్ఛంద సంస్థ 15వ వసంతంలోకి అడుగిడిన సందర్భంగా సంస్థ వ్యవస్థాపక వార్షికోత్సవ సంబురాలను నిజాం కళాశాలలో నిర్వహించారు. సోమవారం సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ సింగాడే ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో భాగంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సంస్థ నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ కమి టీ, విద్యా, ఆరోగ్యం, వ్యవసాయం, పర్యావరణం 4 మంత్రిత్వ శాఖలను, 22 మంది మహిళా సభ్యులతో తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం వర్కింగ్ కమిటీని ఎన్నుకున్నట్లు వివరించారు. సంస్థ రాష్ట్ర కార్యదర్శిగా షేక్ సోహైల్, కోశాధికారిగా అనంత శర్మ, సం యుక్త కార్యదర్శిగా తుంగ తుర్తి శివ, గ్రేట ర్ హైదరాబాద్ అధ్యక్షురాలిగా దరక్ష ఫాతి మా, సంస్థ సభ్యులుగా అరవింద్, పద్మిని, రిషిక, హర్షిణి, ఆకాశ్, గోపిచంద్, శ్రావణి, గణేశ్‌లను ఎన్నుకున్నారు.

మద్యం తాగేందుకు వెళ్లి అనుమానాస్పద మృతి..

కార్వాన్, మే 27: బెల్ట్ షాప్‌లో మద్యం తాగేందుకు వెళ్లిన ఓ వృద్ధుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన సోమవారం రాత్రి కుల్సుంపురా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మ